WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

28-12-2024



## దేశం ఓ విశిష్టమైన నేతను కోల్పోయింది

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఖమ్మం ఎంపీ, మంత్రి పొంగులేటి నివాళులు**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

05



# గడువు 4 నెలలే...!

## లక్ష్యం 18 కోట్లు

- పన్నులపై ధ్యాసే లేదు
- కమిషనర్ చెప్పిన కదిలికేది
- కుర్చీ కదలని అధికారులు
- ప్రణాళిక లోపంతో కలెక్షన్‌కి రాని పన్నులు

06



## దళారుల దందా

నారాయణపురం ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారులు రైతుల దగ్గర నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావుపేట తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందిని ఘటనాస్థలికి పంపి దళారులకు హెచ్చరిక జారీ చేశారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రవేశించి ధాన్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

04

# నేను... మీ శీనన్నను

## మీరు అడిగింది చేస్తా.. అందరికి ఇళ్ళు ఇస్తా

**నర్సింహులగూడెంలో కూలీలతో మంత్రి పొంగులేటి**





ఏం అక్కా బాగున్నావా..! ఏరా చెల్లి బాగున్నావా...! అక్కలు, చెల్లెమ్మలు అందరు బాగున్నారా..! వరి నాట్లలో ఇవాళ బిజిగా ఉన్నట్లున్నరుగా.. చెల్లెమ్మ ఎంత కూలీ ఇస్తున్నారు.. అంటూ వరినాట్లు వేస్తున్న కూలీలతో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అప్యాయంగా పలకరిస్తూ మాట్లాడారు. శుక్రవారం కూసుమంచి మండలం ఎర్రగడ్డతండా గ్రామంలో జరుగుతున్న వివాహ రిసెప్షన్ కు వెళ్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మార్గమధ్యలో నర్సింహులగూడెం- కొత్తూరు సమీపంలో ప్రయాణిస్తుండగా అక్కడ వరినాట్లు వేస్తున్న కూలీలు మంత్రికి హాయ్ చేబుతుండగా మంత్రి చూసి కారు ఆపు అక్కడ దిగారు. నాట్లు వేస్తున్న కూలీలను పిలిచి వారిని ఆప్యాయంగా పలకరించారు.

పాలేరు, మహా

03

# సర్వేకు సహకరించండి

## రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్

**ఖమ్మం, డిసెంబర్-27:మహా:** ఇందిరమ్మ ఇండ్ల సర్వే విషయంలో ప్రజలు సహకరించాలని రాష్ట్ర హౌసింగ్ ఎండి వి.పి గౌతమ్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు. ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు.**

## మన్మోహన్ సింగ్ సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి, డిసెంబర్ 27 మహా:** దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరవలేనివి అని కాంగ్రెస్ నాయకులు పలువురు పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంతాప సభ ను నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... తన తెలివి తో దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేశారని అన్నారు. గొప్ప ఆర్థిక నిపుణుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, బాలాజీ, జెర్రిపోతుల సత్యనారాయణ, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మైశా శంకర్, కడియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఆందోళన చెందనవసరం లేదు..

**నేలకొండపల్లి, డిసెంబర్ 27 మహా:** సొసైటీ పరిధిలోని రైతులు ఆందోళన చెందనవసరం లేదని రాజారాంపేట సొసైటీ చైర్మన్ డి.బాలాజీ పేర్కొన్నారు. మండలం లోని మంగాపురంతండా లో ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు... కాంటాలు వేగవంతంగా చేపట్టాలని సిబ్బంది ని అదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సొసైటీ పరిధిలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగంగా చేపట్టినట్లు తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతు పండించిన ప్రతీ చివరి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వస్తున్నందున్న రైతులు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధి లో మిగిలిన ధాన్యం ను శర వేగంగా కాంటాలు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రామకోటయ్య, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ కళాకారిణిగా పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ ఎంపిక

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 27,మహా:** ఖమ్మం జిల్లాకు చెందిన సామాజిక సేవకురాలు, రాష్ట్రస్థాయి జానపద కళాకారిణి పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ ఈ ఏడాదికి గాను ఉత్తమ కళాకారిణిగా సన్మానం అందుకున్నారు. ఉత్తర తెలంగాణా పీపుల్స్ మూమెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా.. సామాజిక, కళా రంగాల్లో విశిష్ట సేవ చేసిన వారికి అందించే.. వార్షిక పురస్కారం ఈ ఏడాది పత్తిపాటి లక్ష్మీకాంతమ్మను వరించింది. శుక్రవారం.. హుస్నాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్వర్యంలో.. మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా.. లక్ష్మీకాంతమ్మకు పురస్కారం అందజేశారు. చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన లక్ష్మీకాంతమ్మ గత 30 సంవత్సరాలుగా.. వివిధ కళా రూపాలు, సామాజిక కార్యక్రమాల ద్వారా మహిళా సంక్షేమం, స్త్రీ విద్య, మూఢ నమ్మకాలపై చైతన్యం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషిచేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంచే ఎన్నో పురస్కారాలతో పాటు, జాతీయ స్థాయిలో ఇచ్చే అంబేద్కర్ పురస్కారాన్ని సైతం లక్ష్మీకాంతమ్మ అందుకోవడం విశేషం.



## ఇల్లందు కారేపల్లి బైపాస్ రోడ్‌లో

# ఘోర రోడ్డు ప్రమాదం





ఇల్లందు ,డిసెంబర్ 27 ,మహా: ఇల్లందు కారేపల్లి బైపాస్ రోడ్ లోని సోలార్ ప్లాంట్ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎల్లావుల మల్లయ్య (50) అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోలార్ పవర్ ప్లాంట్ సమీప%శీ%లో పది రోజులుగా వస్తున్నటువంటి ద్విచక్ర వాహనాలు వేగంగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందారని తెలిపారు. తీవ్ర గాయాలైన వెంకటేశ్వర్లు తో పాటు మరో ఇరువురిని అత్యవసర వైద్యనిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలను వైద్యశాల వైద్యుడు హర్షవర్ధన్ తెలుసుకోగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంకటేశ్వర్లు పరిస్థితి విషమంగా ఉందని మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. వెంకటేశ్వర్లు తో పాటు వారిని సైతం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం రెఫర్ చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం స్థలంలోని భయానక దృశ్యాలు ఒళ్ళు గగుర్లు పుట్టే విధంగా ఉన్నాయని ఆ మార్గం వెంట వెళ్లే ప్రయాణికులు వాపోయారు. ఇదిలా ఉండగా ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధితుల వివరాలు తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## రైతుల సంక్షేమం కోసమే పెట్రోల్ బంక్ ఏర్పాటు

**నేలకొండపల్లి, డిసెంబర్ 27 మహా:** రైతుల సంక్షేమ కోసమే సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెరువుమాధారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ దీరావత్ బాలాజీ పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం లో సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా పెట్రోల్ బంక్ నిర్మాణం కు శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..గతంలో కేవలం డిజిల్ బంక్ గా ఉన్న వినియోగదారుల బంక్ ను రైతుల సౌకర్యార్థం రిటైల్ బంక్ గా ప్రభుత్వ అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతులకు, వినియోగదారులకు పెట్రోల్ కు ఇబ్బంది లేకుండా చూసేలా పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంక్ లో ఇక నుంచి డీజిల్. పెట్రోల్ ను విక్రయించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో -సొసైటీ సీఈవో పి.రామకోటయ్య, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడు ఆరంపుల సతీష్ కు సన్మానం

**ఖమ్మంరూరల్, డిసెంబర్ 27, మహా:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆరంపుల సతీష్ ను హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో శుక్రవారం సన్మానించారు. దీనిని రాష్ట్ర కమిటీ, సారేపల్లి కొండలరావు ఫౌండేషన్ సౌజన్యంతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో జానపద కళాకారుల సంఘానికి చేస్తున్న సేవలను గుర్తిస్తూ తన ఆటపాటను గుర్తించి రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కె.వి.రమణాచారి, సారేపల్లి ఫౌండేషన్ అధినేత కొండలరావు,తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల చేతుల మీదుగా నిర్వహించారు.





# నేను.. మీ.. శీనన్నను

## ..మీరు అడిగింది చేస్తా



**పాలేరు, డిసెంబర్ 27, మహా:** ఏం అక్కా బాగున్నావా..! ఏరా చెల్లి బాగున్నావా...! అక్కలు, చెల్లెమ్మలు అందరు బాగున్నారా..! వరి నాట్లలో ఇవాళ బిజిగా ఉన్నట్లున్నరుగా.. చెల్లెమ్మ ఎంత కూలీ ఇస్తున్నారు.. అంటూ వరినాట్లు వేస్తున్న కూలీలతో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అప్యాయంగా పలకరిస్తూ మాట్లాడారు. శుక్రవారం కూసుమంచి మండలం ఎర్రగడ్డతండా గ్రామంలో జరుగుతున్న వివాహ రిసెప్షన్ కు వెళ్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మార్గమధ్యలో నర్సింహులగూడెం- కొత్తూరు సమీపంలో ప్రయాణిస్తుండగా అక్కడ వరినాట్లు వేస్తున్న కూలీలు మంత్రికి హాయ్ చేబుతుండగా మంత్రి చూసి కారు ఆపు అక్కడ దిగారు. నాట్లు వేస్తున్న కూలీలను పిలిచి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఏరా చెల్లెమ్మ, అక్కయ్య అంటూ మాట్లాడారు. ఏరా చెల్లి ఈ రోజు ఎంత భూమిలో నాటు వేశారు,రోజుకు కూలీ ఎంత వస్తుంది అని అడిగారు. వరినాట్లతో బిజీగా ఉన్నట్లుగా ఉన్నారే చెల్లే అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఏం లేదు అన్న, అందరం కలిసి నాలుగు ఎకరాల్లో రోజు నాటు వేస్తాం. అన్ని డబ్బులు జమ చేసి పంచుకుంటాం, ఒకనాడు 600 వస్తాయి, మరో నాడు1000 కూడా వస్తాయి. నాట్లు అయిపోగానే పనులు ఉండవు అని చెప్పారు. ఇంకో ఆమె మంత్రిని రోడ్డు విషయమే అడగ్గా.. ఈ రోడ్డు మంజూరైంది. త్వరలోనే నేనే వచ్చి శంఖుస్థాపన చేస్తానే చెల్లెమ్మ అంటూ సమాధానమిచ్చారు. మరో ఆమె నాకు ఇల్లు లేదు సార్ అడగ్గా అందరికి సొంత ఇళ్లున్నాయా మీకు అని అడిగారు. చాలా మందికి లేవు అని చెప్పారు. దీంతో కూలీలకూ కొంత సహాయం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందరకి అన్నయ్య ప్రేమతో ఇచ్చే డబ్బులతో చేతికి గాజులు వేయించుకోమని చెప్పి కొంత నగదును అందించారు. అదేవిధంగా కొద్ది దూరం నుంచి వస్తున్న మహిళలను పిలిచి మాట్లాడారు. అందరికి ఇండ్లు ఉన్నాయా అని అడిగారు. వారికి అర్థిక సహాయం అందించారు. నేను మీ అన్నయ్యను..మీ శీన్నను.. మీరు అడిగేంది ఇస్తా.. రోడ్లు అని వెపిస్తా, సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని నచ్చినట్టు కట్టుకోమని హామీ ఇచ్చారు. అడిగినోళ్ళందరికి ఇళ్ళు ఇస్తా చెల్లెమ్మ.. మీ అన్నయ్య ఉన్నాడుగా మీరేమి ఇబ్బంది పడోద్దంటూ చెప్పి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ సర్పంచ్ బజ్జూరి వెంకట్ రెడ్డి, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఒక మంచి మేధస్సును కోల్పోయింది

**కామేపల్లి డిసెంబర్ 27 మహా:** రాజకీయ సంపదలు ఒక మేదస్సును కోల్పోయినట్లు ఉంది అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి డిసిసి జిల్లా అధ్యక్షులు పూల దుర్గాప్రసాద్ లు అన్నారు మండల పరిధిలోని కొత్త లింగాల విగ్రహం వద్ద దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అర్థిక వ్యవస్థ సంక్షోభములో కూరుకుపోతున్న సందర్భంలో అవలీలగా దేశాన్ని సంపదను మెరుగుపడేలా చేసిన అజానూబహుడని గుర్తు చేశారు న్యాయ శాస్త్రంలో కూడా న్యాయవాదిగా దేశ పార్లమెంటరీ విధానానికి మచ్చలేని మహా గొప్ప నాయకుడని అన్నారు ఆర్థిక సంస్కరణలు రూపుదిద్దడంలో ప్రపంచ ఖ్యాతి పొంది ఉన్నారని ఉన్నారు ఆధార్ ఉపాధి హామీ వంటి అద్భుతమైన పథకాలు ముందుకు తీసుకొచ్చారు విశాల స్వభావం కలిగిన బాధాకరమైన విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి మేకల మల్లి బాబు యాదవ్ గుజ్జలపూడి రాంబాబు దమ్మలపాటి సత్యనారాయణ పాల్గొన్నారు



# భద్రాద్రి జిల్లాను పర్యాటకరంగంగా అభివృద్ధే లక్ష్యం

## ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- ములుగు బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు గ్రామస్థులను పంపించిన కలెక్టర్
- హైదరాబాద్ లోని వీ లీవ్ ఇన్ బాంబు నైన్, ఐకీయ సందర్శన
- కేరళ రాష్ట్రం వయానాడ్ జిల్లాలోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం పరిశీలన



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ను పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని ప్రత్యేకమైన పర్యటక ప్రాంతాలు, గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేసి పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలో భద్రాచలం ఐటిడిఏ పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్న గిరిజన మ్యూజియం, గోదావరి ఘాట్ వద్ద రివర్ సైడ్ క్యాంపెనింగ్, బుజ్జి గుప్ప గిరిజన గృహాల సందర్శన , బెండలంపాడు, తుమ్మల చెరువు, పూబెల్లి లో పర్యాటక రంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్న నేపథ్యంలో అధికారులకు మరియు ఆయా గ్రామ సభ్యులకు పర్యాటకరంగా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, అవలంబించాల్సిన పద్ధతులు పై మరింత అవగాహన పెంపొందించేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో తయారయ్యే ప్రత్యేక వస్తువులు, తయ్యారి పద్ధతులు, వంటకాలు తయారీలో అవలంబించే పద్ధతులు తెలుసుకొని తద్వారా జిల్లాలో ఆ పద్ధతులు ఉపయోగించి జిల్లా ప్రత్యేకమైన వంటకాలను మరింత నాణ్యత, రుచిగా పర్యాటకులకు అందించేదుకు వీలుగా జిల్లా నుండి కొంతమంది సభ్యులను వివిధ ప్రాంతాలకు పంపించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం బొజ్జిగుప్ప, బెండలంపాడు, భద్రాచలం, పూబెల్లి గ్రామ సభ్యులు, సిబ్బంది తో కూడిన 25 సభ్యుల బృందాన్ని ములుగు జిల్లాలోని పసర అటవీ ప్రాంతంలో ఉన్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు పంపించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి గుడారాలు, సహజ సిద్ధంగా కర్రలతో ఏర్పాటు చేసిన పందిళ్ళు, మంచెలు, క్రీడా మైదానాలను బృంద సభ్యులు పరిశీలించారు. సభ్యులు తమ గ్రామాల్లో కూడా ఇటువంటి ఏర్పాటు చేసుకొని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచటానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారుల దందా



**దళారులను హెచ్చరిస్తున్న రెవిన్యూ సిబ్బంది..**

**అశ్వారావుపేట, డిసెంబర్ 27, మహా:** నారాయణపురం ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారులు రైతుల దగ్గర నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావుపేట తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందిని ఘటనాస్థలికి పంపి దళారులకు హెచ్చరిక జారీ చేశారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రవేశించి ధాన్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. ఈ క్రమంలో తహసీల్దార్ చర్యలతో ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులు కేంద్రం నుంచి బయటికి పరుగులు తీశారు. దీంతో, ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియను భద్రపరిచేందుకు, కేంద్రంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## స్మశానానికి దారి లేక ప్రజల అవస్థలు



**అశ్వారావుపేట/చంద్రుగొండ, డిసెంబర్ 27, మహా:** అంబేద్కర్ కాలనీ ప్రజలు స్మశానానికి సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో మరణించినవారి దహన సంస్కారాలు నిర్వహించేందుకు దారి సౌకర్యం లేకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా పేదల సమస్యలు మాత్రం మారడం లేదు. స్మశానానికి సరైన మార్గం కూడా కల్పించక పోవడం బాధాకరమన్నారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోతే జనవరిలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం అని స్థానికులు స్పష్టం చేశారు. ఆదివాసీ నాయకుడు తంబర్ల రవి సారథ్యంలో బీజేపీ, టిడిపి నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు చంద్రుగొండ మండలంలో స్మశానానికి వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా, ప్రైవేటు భూములను స్మశానానికి మార్గంగా ఉపయోగించేందుకు ప్రభుత్వ చర్యలు అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు గుగులోత్ శ్రీనివాస్, కోడెం నాగేశ్వరరావు, టిడిపి మహిళా నేత డా. విజయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు (బుజ్జి), దళిత సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి ఘనంగా నివాళులు



**అశ్వారావుపేట, డిసెంబర్ 27, మహా:** అశ్వారావుపేట మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డా. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం రాత్రి మాజీ ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అయన సేవలను కొనియాడుతూ ఆయన దేశానికి అందించిన అమూల్యమైన పాలనను స్మరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను మలుపు తిప్పిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. మహానేతను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ, ఉపాధి కోసం ఐద్వా డిమాండ్




**ఖమ్మం సిటి, డిసెంబర్ 27, మహా:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఖమ్మం జిల్లా వర్క్ షాపు సుందరయ్య భవనంలో మెరుగు రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు పి. అరుణ్ జ్యోతి ప్రసంగిస్తూ మహిళల రక్షణ, స్వేచ్ఛ, సమానత్వం ప్రధాన కర్తవ్యాలని తెలిపారు.మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు పాలకుల వైఫల్యాన్ని సూచిస్తాయని విమర్శించారు. యువత చెడు మార్గం పట్టడం వల్ల సంఘంలో మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలు ఆపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి బండి పద్మతోపాటు పి. నాగ సులోచన, మేహురు నిసాబేగం, టి. విజయ పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలను పాటించాలి



**భద్రాచలం, డిసెంబర్ 27, మహా:** రహదారిపై వాహన దారులు తప్పని సరిగా భద్రత నియమాలు పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే నిండు ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుందని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. శుక్రవారం సారపాక ఐటిసి రామెటీరియల్ సిసిఏ ఆఫీస్ నందు నిర్వహించిన భద్రతా నియమాల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు హెల్మెట్ దరించాలని, ట్రాఫిక్ నియమాలు ఆచరించాలని అప్పుడే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని సూచించారు.

మహా పత్రిక
ANN తెలుగు

## డ్రైన్ పూడ్చిన యజమానికి జరిమానా



**ఖమ్మం సిటీ, డిసెంబర్ 27 , మహా:** ఖమ్మం కార్పొరేషన్ 29వ డివిజన్ ప్రకాష్ నగర్ ప్రధాన రహదారిలో డ్రైన్ పూడ్చి ప్లాట్ శుభ్రం చేస్తున్న యజమానికి మున్సిపల్ అధికారులు రూ.5000 జరిమానా విధించారు. పరుచూరి గోడౌన్ సమీపంలో జె .వెంకటేశ్వర్లు నిబంధనలకు విరుద్ధంగా డ్రైన్ పూడ్చి పనులు చేపడుతుండగా, స్థానిక శానిటరీ జవాన్ సమాచారం మేరకు శానిటరీ సూపర్ వైజర్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని చర్యలు తీసుకున్నారు. సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ పనుల సమయంలో డ్రైనేజీ కాలువలను పూడ్చి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే, చట్టపరమైన చర్యలతోపాటు జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ చర్యల్లో శానిటరీ జవాన్లు వెంకటేశ్వర్లు, చ. నాగేశ్వరరావు, జి. రమేష్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు



**జూలూరుపాడు, డిసెంబర్ 27:మహా:** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు ప్రణాళిక కర్తగా, సంస్కరణ వేత్తగా తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. పంజాబ్‌లో జన్మించిన మన్మోహన్ సింగ్ ఐదుసార్లు రాజ్యసభ సభ్యునిగా సేవలందించారని, 2004-2014 మధ్య ప్రధానిగా దేశానికి అద్భుతమైన నాయకత్వం అందించారని అన్నారు. కార్యక్రమంలో వేంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు రామ్ శెట్టి నాగేశ్వరరావు, దేవరకొండ కిరణ్, మోదుగు రామకృష్ణ, మాడుగుల నాగరాజు, కొమ్మిని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అరుణోదయ 50 ఏళ్ల స్వర్ణోత్సవాల జయప్రదం చేయండి



**వైరా, డిసెంబర్ 26:మహా:** డిసెంబర్ 31న వైరాలో జరగనున్న అరుణోదయ 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభ, ప్రదర్శన, నూతన సంవత్సర వేడుకల పోస్టర్‌ను ఖమ్మం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. సమాఖ్య జిల్లా అధ్యక్షుడు టీ. యోగానందం మాట్లాడుతూ, అరుణోదయ కష్టజీవుల హక్కుల రక్షణకు గళం విప్పి, కళారూపాలను ప్రదర్శించిందని గుర్తు చేశారు. వైరా విక్రమ్ భవన్ నుండి కళాకారుల ప్రదర్శనతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం గాంధీ సెంటర్ వద్ద బహిరంగ సభ జరుగుతుంది. సభలో ప్రొఫెసర్ వినయ్ బాబు, కవి యశపాల్, సీపీఐ (ఎంఎల్) నాయకులు ఎం.బి. కృష్ణారెడ్డి తదితరులు ప్రసంగిస్తారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారావు, వై. జీవన్, గుమ్మడి సంపత్, నజీర్ తదితరులు పాల్గొననున్నారు.

## సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సత్యం మృతి

**ఖమ్మం రూరల్/ డిసెంబర్ 27, మహా:** ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పు గండ్ల సత్యం(92) అనారోగ్యంతో శుక్రవారం ఇంటి వద్ద మృతి చెందారు. మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా మృతదేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అలాగే శత వసంత వేడుకలను పురస్కరించుకొని సీనియర్ కామ్రేడ్స్కు జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన మెమొంటో, శాలువను కుమారుడు ఉప్పుగుండ్ల ప్రభాకర్కు అందజేశారు. ఈ సత్కారానికి సత్యం ఆహ్వానితుడైనప్పటికీ ఆయన అనారోగ్య పరిస్థితుల్లో హాజరుకానందున ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు శంకరయ్య, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీ ఆరంపుల సైదులు, వరంగల్ క్రాస్ రోడ్డు శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, నాయకులు వెంపటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశం ఓ విశిష్టమైన నేతను కోల్పోయింది

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఖమ్మం ఎంపీ, మంత్రి పొంగులేటి నివాళులు




**ఖమ్మం, డిసెంబర్ 27:మహా:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశం ఓ విశిష్టమైన నేతను కోల్పోయిందని, ఆయన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. 1932 సెప్టెంబర్ 26న పంజాబ్‌లో జన్మించిన మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో 2024 డిసెంబర్ 26న మరణించారు. ముఖ్యంగా భారత ఆర్థిక వ్యవస్థను నూతన దిశలోకి తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారు. 2004-2014 మధ్య ప్రధానిగా దేశానికి సేవలందించిన ఆయన, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అడుగు వేసి చారిత్రాత్మక నిర్ణయానికి కారణమయ్యారు. తన హయంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, ఆధార్ పథకం వంటి సంస్కరణలను అమలు చేశారు. 2008లో అమెరికా-భారత పౌర అణు ఒప్పందంపై సంతకం చేసి భారత అంతర్జాతీయ సంబంధాలను కొత్త మలుపు తిప్పారు. మన్మోహన్ సింగ్ వినయశీలత, చాతుర్యం రాజకీయ జీవనానికి ఆదర్శంగా నిలిచాయని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు సర్వదా గుర్తుండిపోతాయని సంతాపం వ్యక్తం చేశారు.

### మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్: మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, డిసెంబరు 27, మహా:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. 15వ లోక్ సభ లో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా ఉన్న సమయం లో పలు విషయాలు పైన మన్మోహన్ సింగ్ ను నేరుగా కలిసి చర్చించడం తో పాటుగా, లేఖలు రాయడం జరిగిందన్నారు.

### మన్మోహన్ సింగ్‌కు వైరా కాంగ్రెస్ సంతాపం



**వైరా, డిసెంబర్ 27:మహా:** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంతాపం వ్యక్తమైంది. ఏదునూరి సీతారాముల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థకు జీవం పోసిన నేతగా, ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా తనదైన ముద్రవేశారని కొనియాడారు. దేశ ఆర్థిక విప్లవానికి సింగ్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పంపిణీ



**బోనకల్, డిసెంబర్ 27, మహా:** మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు తొర్లపాటి ఏసు ఆకస్మికంగా గుండెపోటుతో ఈ నెల 14వ తారీఖున మృతి చెందాడు, వారి కుటుంబ సభ్యులకు ఓదార్పునిస్తూ ఆర్థిక సహకారాన్ని ఇచ్చిన మాజీ ఎంపీటీసీ చంద్ర శ్రీ లక్ష్మీ కిరణ్ 5000 గ్రామ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మరసకట్ల సంజీవరావు 3000 మొత్తం ఎనిమిది వేల రూపాయలను చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. తోర్లపాటి ఏసు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కార్యదర్శి బూసి శివాజీ, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మరసకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సభ్యులు కోటపర్తి సతీష్,దిరిపురపు సత్యనారాయణ, లింగాల అంజి, గడ్డం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు ముళ్ళపాటి అబ్రహం, గుజ్జు సురేష్, పాగి శాంతయ్య, సోమ ఏసు, తొర్లపాటి మోషే, తోటమాల రవి, కాంగ్రెస్ కార్యకర్తలు బెజ్జం రాజు, ఖమ్మం శ్రీను, ఖమ్మం ప్రసాద్, యాదాల సుందర్రావు, మర్సకట్ల మోక్ష నందం, మర్సకట్ల పుల్లయ్య, అఖిలపక్ష కార్యకర్తలు కొప్పుల వెంకటరత్నం, మర్సకట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

FOLLOW: @ANNTELUGU
28-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# గడువు 4 నెలలే!

## లక్ష్యం 18 కోట్లు ..పన్నులపై ధ్యాసే లేదు

- కమిషనర్ చెప్పిన కదలికేది
- కుర్చీ కదలని అధికారులు
- ప్రణాళిక లోపంతో కలెక్షన్ కి రాని పన్నులు

**ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్ను వస్తువుల చేయడానికి కేవలం నాలుగు నెలలు మాత్రమే గడువు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం నిర్లక్ష్యాన్ని వేయడం లేదు. కార్పొరేషన్ పరిధిలో దాదాపు 18 కోట్ల రూపాయల మేరకు ఇంటి పన్ను వసూలు చేయాల్సి ఉండగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తున్నారు. ఫలితంగా లక్ష్యం మేరకు ఇంటి పన్ను వసూలు చేస్తారా లేదా అనే మీమాంస నెలకొని ఉన్నది.** ఖమ్మం, మహా

ఖమ్మం కార్పొరేషన్ లో ప్రధాన ఆదాయ వనరుగా ఇంటి పన్ను ట్రేడ్ లైసెన్స్ పన్ను ఉన్నాయి. వీటిపై మాత్రం సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదు. ఈ విషయంలో నగర కమీషనర్ అభిలాష్ సగస్య అనేకమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించి ఒక ప్రణాళిక ప్రకారం ఇంటి పనులు వసూలు చేయాలని ఆదేశించారు. కానీ అధికారులు మాత్రం ఎప్పటిలాగాని వారి వ్యవహార శైలిని కొనసాగిస్తూనే ఉన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లోని 60 డివిజన్ నుండి దాదాపు 30 కోట్ల రూపాయల మేరకు ప్రతిఏటా ఆదాయం వస్తూ ఉంది. పనుల ద్వారా వచ్చే ఆదాయంతో కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం పన్నులు వసూలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ఇప్పటివరకు సగం కూడా పన్నులు వసూలు కాలేదు. ఇంకా కేవలం నాలుగు నెలల సమయం ఉన్నప్పటికీ వసూళ్లు చేయాల్సిన లక్ష్యం మాత్రం పద్దెనిమిది కోట్ల వరకు ఉంది. ప్రతి ఏటా పన్నుల వసూల విషయంలో దృష్టి పెట్టి చక చక రాబట్టే అధికారులు దృష్టి సారిం చలేక పోతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 15 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను రూపంలో వసూలు చేయగా, నల్ల పనుల రూపంలో కోటి రూపాయల వరకు వసూలు చేశారు. ఈయడాది కొత్త ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి రకరకాల సర్వేలు ప్రభుత్వ డ్యూటీల పేరుతో సంబంధిత అధికారులు పన్నుల వసూళ్లపై దృష్టి సారించడం లేదు.

### టాక్స్ వసూల్ ఆశించిన మేర రావడం లేదు

వరదల సమయంలో నెల రోజులు, ఇంటింటి సర్వే సమయంలో మరో నెల రోజులు ఇలా అనేక ప్రభుత్వ కార్యకలాపాలపై కార్పొరేషన్ సిబ్బంది పనిచేయడం వలన టాక్స్ వసూళ్లు ఆశించిన మాత్రం రాలేదని తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో అధికారులందరూ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగి నాలుగు నెలల్లో రావలసిన టాక్సును వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. అయితే అధికారులు మాత్రం ఆ దిశగా పనిచేయడం లేదని స్పష్టమవుతుంది.

## ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఎర్రుపాలెం, డిసెంబరు 27, మహా:** ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## మన్మోహన్ సింగ్‌కు జర్నలిస్టుల నివాళ్ళు



**కూసుమంచి, డిసెంబరు 27,మహా:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల కూసుమంచి జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నివాళులు అర్పించారు. కూసుమంచి మండలం కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో కూసుమంచి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గరిణి నాగేశ్వరరావు, సంతోష్ కుమార్, ఇరుగు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గోవిందా వెంకట్, మోహన్ రావు, వెంకట్ రెడ్డి, కొమ్ము ప్రసాద్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ. ఖలీమ్, బానోతు శ్రీనివాస్, బానోతు రాములు నాయక్, రామారావు

## గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమ్మెకు మద్దతు

**ఖమ్మం సిటి, డిసెంబర్ 27, మహా:** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమ్మెకు తెలంగాణ గోర్ బంజర ఎంప్లాయిస్ ఫెడరేషన్ (టి.జి.బి.ఈ.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ మద్దతు తెలిపారు. సంఘీభావం ప్రకటించిన శోభన్ నాయక్, 2100 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలన్న వారి న్యాయబద్ధమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. గిరిజన విద్యా వ్యవస్థలో కాంట్రాక్టు ఉపాధ్యాయులు కీలక భూమిక నిర్వహిస్తున్నందున వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డి. రాములు, బి. లచ్చు నాయక్, జె. నాగేశ్వరరావు, బి. సింగ్య, బి. దేవా, బి. కేశవ నాయక్ పాల్గొన్నారు.



## చరితార్థుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

**మధిర, డిసెంబర్ 27, మహా:** కేంద్ర ఆర్థిక మంత్రిగా మాజీ ప్రధానమంత్రిగా పలు రకాలుగా దేశానికి సేవ చేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చరితార్థుడు అని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మధిర మునిసిపల్ టౌన్ టీడీపీ బాధ్యులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించి భారతదేశ అత్యుత్తమ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించి వారి చిత్రపటానికి తెలుగుదేశం నాయకులు ఘనంగా నివాలులు అర్పించారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాష్ట్ర టీడీపీ నాయకులు చేకూరి శేఖర బాబు మదిరపట్టణ టీడీపీ మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు మేడేపల్లి రాణి సీనియర్ టీడీపీ నాయకులు పాశం రామనాథం సట్టు వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి రాయప్ప గణేష్ కిషోర్లు మాట్లాడుతూ దేశానికి దివంగత మన్మోహన్ సింగ్ వివిధ హోదాలలో అందించిన చిరస్మరణీయమైన సేవలను భారత ప్రజలు ఎప్పటికీ మరువరు అని అన్నారుఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ డిసెంబర్ 27 (మహా న్యూస్) :** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికులు కొత్తపల్లి సుందరయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు దొడ్డ వెంకటయ్య, బొమ్మగారి రామనాథం, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, రామయ్య, గోవిందు నరసింహారావు, సిఐటియు నాయకులు ముచ్చింతల చెన్నయ్య, భవాని, తదితరులు ఉన్నారు.